## మెదక్ నుంచి మీర్జాపల్లి స్టేషన్ వరకు రైల్వే లైన్

**-కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరిన మాజీ ఎమ్మెల్యే**

**పాపన్నపేట, జనవరి 30, ప్రభాతవార్త:** మెదక్ రైల్వేస్టేషన్ నుంచి మీర్జాపల్లి రైల్వేస్టేషన్ వరకు రైల్వేలైన్ ఏర్పాటుచేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి కోరారు. అకన్నపేట నుంచి మెదక్ రైల్వే లాగానే మెదక్ నుంచి మీర్జాపల్లి వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రైల్వేమంత్రికి మాజీ ఎమ్మెల్యే మెయిల్ ద్వారా వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ ప్రాంతమైన మెదక్ పరిసరాల్లో ప్రత్యేక పుణ్యక్షేత్రమైన ఏడుపాయల. దేశంలోని ఎనిమిదవ అతిపెద్దదైన ఫోర్ట్ పేరు మెదక్ జిల్లా, చరిత్రక, పర్యాటక ప్రాంతం అయిన మెదక్‌పై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించామన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో నాటి సిఎం రాజశేఖర్‌రెడ్డి సహకారంతో అక్కన్నపేట నుంచి మెదక్‌కు నూతన రైల్వేలైను నిర్మాణం అయిందని గుర్తుచేశారు. మెదక్ పట్టణం నుంచి మీర్జాపల్లి వరకు అయ్యే ఖర్చులో సగభాగం రాష్ట్ర ప్రభుత్వం భరించేలా త్వరలో సిఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## విద్యుదాఘాతంతో యువ రైతు మృతి

**ములుగు, జనవరి 30 (ప్రభాతవార్త):**

విద్యుత్‌షాక్‌తో యువ రైతు మృతి చెందిన సంఘటన ములుగు మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ములుగు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం క్షీరసాగర్ గ్రామానికి చెందిన కుకునూరి శ్రీనివాస్(42) తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లడానికి ఇతరుల పొలం నుండి నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో విద్యుత్ వైరు కాలుకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే కుటుంబసభ్యులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న కుటుంబసభ్యులు బోరున విలపించారు. మృతునికి భార్య సరితతో పాటు కుమారుడు, కూతురు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న ములుగు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి శ్రీనివాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

## ఫిబ్రవరి 27న శాసనమండలి ఎన్నిక

**ఫిబ్రవరి 3న నోటిఫికేషన్.. నామినేషన్లకు చివరితేదీ 13**

**-మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 30 ప్రభాతవార్త:**

ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా(ఈసీఐ) కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నిక తేదీలను 29-01-2025న ప్రకటించిందని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌కు సంబంధించి సంబంధిత ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ నోటిఫికేషన్ 03 ఫిబ్రవరి, 2025న జారీ అవుతుందని, నామినేషన్లు సమర్పించడానికి చివర తేదీ 10 ఫిబ్రవరి, స్క్రుటిని 11 ఫిబ్రవరి, నామినేషన్ల ఉపసంహరించుకునేందుకు చివరితేదీ 13 ఫిబ్రవరి, పోలింగ్ 27 ఫిబ్రవరి, 2025న ఉదయం 8 నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు జరుగనుందన్నారు. ఓట్ల లెక్కింపు 03 మార్చి, 2025న ప్రారంభమవుతుందని, ఎన్నికల ప్రక్రియను 08 మార్చి 2025 లోగా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ వచ్చినందున మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) తక్షణమే అమలులోకి వస్తుందని, మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే ఎన్నికల నియమాలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మెదక్‌జిల్లాలోని పోలీస్, ఎన్నికలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ ఆదేశాలను గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడించారు. టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్‌ఓ శ్రీనివాసరావు, సంబంధిత ఆర్డీవోలు, తాహశీల్దారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలు విధిగా పాటించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**



అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**పాపన్నపేట, జనవరి 30, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు విధిగా పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. గురువారం పాపన్నపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ శాసన మండలి, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిందని పేర్కొన్నారు. పోలింగ్ బూత్‌లను కలెక్టర్ పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

## ములుగు తహసీల్దార్‌గా ఆరీఫా

**ములుగు, జనవరి 30 (ప్రభాతవార్త):** ములుగు మండల నూతన తహసీల్దార్‌గా ఆరీఫా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ములుగు తహసీల్దార్‌గా పనిచేసిన ప్రవీణ్‌రెడ్డి బదిలీపై మద్దూర్ మండలానికి వెళ్లగా మద్దూర్‌లో తహసీల్దార్‌గా పనిచేసిన ఆరీఫా ములుగు మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ ఆరీఫాకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం తహసీల్దార్ ఆరీఫా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, ప్రజలందరూ సహకరించాలని తెలిపారు.

## విద్యార్థులు చదువుపై దృష్టిసారించాలి : డిఇవో




మాట్లాడుతున్న డిఈఓ రాధా కిషన్

**అల్లాదుర్గం, జనవరి 30, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా చదివి మంచి శ్రేణుల్లో ఉత్తీర్ణులు కావాలని జిల్లా విద్యాధికారి రాదాకిషన్ సూచించారు. మండలపరిధిలోని ముస్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో పరీక్షలకు హాజరయ్యేతీరుపై అవగాహన కల్పించారు. మార్చి 21 నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని, అందుకు విద్యార్థులు చదువుపై దృష్టిని సారించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ధనుంజయ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, అల్లాదుర్గం ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రమేష్, జనార్ధన్, సంజీవయ్య, సత్యనారాయణ, వీరప్ప, గురుచరణం, మౌలానా కృష్ణ, శ్రీకాంత్, సంతోష్, రాజారత్నం, దేవానంద్, ఉపాధ్యాయులు రుక్మిణి, క్రాంతికుమారి, అరుణ,రాధిక, స్వప్న, యాదయ్య, శాంషోద్దీన్ పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ సింధూ నిరసన

**రామచంద్రాపురం, జనవరి 30, ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో గురూరం జరిగిన కౌన్సిల్ సమావేశంలో భారతీ నగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింధూ ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది కాలం నుంచి అభివృద్ధి పనులు కొనసాగనందుకు ప్రజల కొరకు నిధులు అడిగితే అరెస్టు చేయడం ఏమిటని మండిపడ్డారు. బడ్జెట్ మీద ఎలాంటి చర్చ లేకుండా ఆమోదిస్తున్నట్లు ప్రకటించడం అప్రజాస్వామికమని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు ప్రదర్శించిన ప్లకార్డులను కాంగ్రెస్ సభ్యులు చించేయడం,రౌడీల్లా సభలో ప్రవర్తించిన తీరు సభ్య సమాజాన్ని తలదించుకునేలా ఉందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం అయిందని కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఆరోపించారు.



కార్పొరేటర్ సింధూను ఆరెస్టు చేస్తున్న మహిళా పోలీసులు

# ఓ మహాత్మా... ఈ ప్రభుత్వం కళ్లు తెరిపించు

- **దద్దమ్మ కాంగ్రెస్‌కు దారి చూపించు..**
- **ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించు..**
- **బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి**



గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 30 ప్రభాతవార్త:**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఎం.పద్మదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు జగపతి, కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, పార్టీ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు తదితరులతో కలసి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపుమేరకు జనవరి 30 నాటికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం పద్మదేవేందర్, శేరి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఓ మహాత్మా.. మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్నిసాధించి మీ ఆశయాలే స్ఫూర్తిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించామని, సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టామన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ చిత్రాన్ని, ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దారని, అయితే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోందని, మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్‌రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉందన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాత రేసి అటెన్షన్, డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారని, దేశానికి వెన్నుముక అయిన రైతుకు రేవంత్ సర్కారు వెన్నుపోట్లు పొడుస్తోందని, రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని నమ్మబలికి ఏడాదిపాటు ఊరించి చివరికి 6 వేలే ఇస్తామని ఉసూరుమనిపించిందన్నారు. చివరికి వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి రైతులను మళ్లీ అప్పుల పాలు చేసిందని, ఎరువులు, విత్తనాల కోసం మళ్లీ క్యూలైన్లు, వేళాపాళా లేని కరెంట్ కోతలు, వరికి రూ.500 బోనస్ పేరిట బోగస్ మాటలు, ఇవన్నీ కపట కాంగ్రెస్ పాలనలో రైతన్నకు ఈ 420 రోజుల్లో ఎదురైన చేదు అనుభవాలు అన్నారు. ఓ వైపు రుణమాఫీ మోసం, మరోవైపు పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికే 410 మందికి పైగా రైతుల బలవన్మరణాలకు కారణమైందని ఈ కాంగ్రెస్ సర్కారు అన్నారు. మరోవైపు నేతన్నలకిచ్చిన హామీలను తుంగలో తొక్కడంతో చేనేత బతుకులు చితికిపోతున్నాయని, మహిళలకు ప్రతినెలా రూ. 2500 ఇస్తామని, కల్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం అందిస్తామని మోసం చేయడంతో ఆడ బిడ్డలు రగిలిపోతున్నారని, వృద్ధులు, వితంతువుల పింఛన్లు 4 వేలకు పెంచుతామని నమ్మబలికి ఏడాదైనా ఉలుకూపలుకూ లేనిసర్కారు తీరుపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారని, చివరికి బీఆర్ఎస్ ప్రభుత్వం నింపిన ఉద్యోగాలను తన జేబులో వేసుకునే నీచ రాజకీయాలకు తెరతీశారన్నారు. యువత భవితను అంధకారంలోకి నెట్టి క్షమించలేని పాపాన్ని మూటగట్టుకున్నారని, 420 హామీల్లో ఒక్కటంటే ఒక్క వాగ్దానాన్నీ 420 రోజులైనా సరిగా అమలు చేయని ఈ కాంగ్రెస్ సర్కారు మోసాలు రోజు రోజుకూ మితిమీరిపోతున్నాయని, గల్లీలో ఉండే కాంగ్రెస్ నేతలే కాదు.. ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు గాలిమాటలు చెప్పి ప్రజలకు తీరని ద్రోహం చేశారని, గాలిమోటర్లో వచ్చి గ్యారెంటీ కార్డు పేరిట, డిక్లరేషన్ల పేరిట దగా చేశారున్నారు. అడ్డదారుల్లో అధికారం చేజిక్కించుకున్న తరువాత ఇప్పటివరకు ఆ నకిలీ గాంధీలు తెలంగాణ వైపు కనీసం కన్నెత్తి చూడలేదని, ఓ వైపు రైతులను, మరోవైపు మహిళలను, ఇంకోవైపు వృద్ధులు, వికలాంగులను, 2 లక్షల ఉద్యోగాలిస్తామని యువతను, ఇలా ప్రతి వర్గాన్ని నయవంచనకు గురిచేసిన ఈ కాంగ్రెస్ సర్కారుకు ఇప్పటికైనా కళ్లు తెరిపించా లని మహాత్మాగాంధీని సవినయంగా కోరుకుంటున్నామన్నారు. నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ సీఎంకు ఇప్పటికైనా మంచిబుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నామని, దశా బ్దాల పాటు దగాపడ్డ తెలంగాణ బిడ్డలు మళ్లీ అవేకష్టాలు, అవే కన్నీళ్లలో చిక్కుకుని విలవిలలాడు తున్న వేళ ఈ దద్దమ్మ సర్కారుకు 420 హామీల్లో కొన్నైనా అమలు చేసే తెలివినివ్వాలని, మిమ్మల్ని సవినయంగా ప్రార్థిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్, మాజీ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కోకన్వీనర్లు కృష్ణగౌడ్, లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు బీమరి కిషోర్, జయరాజ్, సుంకయ్య, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, రబీ దివాకర్, మెదక్, హవేళి ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజా గౌడ్, సిహెచ్. శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ప్రభురెడ్డి, మోచి కిషన్, పాపయ్య, రాజు, శంకర్, చంద్రశేఖర్‌గౌడ్, మధు, బట్టి, ఉదయ్, శ్రీకాంత్, సంతోష్, ఫాజిల్, అరుణ్, సాయిలు,సాయగౌడ్, మోహన్, శ్రీనివాస్ గౌడ్, బాలయ్య, శ్రీధర్‌రెడ్డి, కిరణ్, వినయ్, రంజిత్, చాంద్ పాషా, నర్సింలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కోదండరాం

**50 టిఎంసిలతో మల్లన్న సాగర్ అవసరం లేదంటే**

## బిఆర్ఎస్ సర్కారు పట్టించుకోలేదు

**ఎమ్మెల్సీ కోదండరాం**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

50 టిఎంసిలతో మల్లన్నసాగర్ నిర్మాణం అవసరం లేదని పరిధిని తగ్గించి నిర్వాసితుల సంఖ్య తగ్గించాలని అప్పటి బిఆర్ఎస్ సర్కార్‌కు ఎంత చెప్పినా పట్టించుకోలేదని ఎమ్మెల్సీ కోదండరాం ఆరోపించారు. సిద్దిపేటలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం మల్లన్నసాగర్ నిర్వాసితులపై కొండి మల్లారెడ్డి రాసిన కవిత సంపుటి గూడు చెదిరిన దృశ్యం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ విషయంపై జస్టిస్ గోష్ కమిషన్ విచారణ కొనసాగుతుందని అన్నారు.ప్రాజెక్టులో భూములు ఇండ్లు కోల్పోయి రోడ్డున పడ్డ రైతుల జీవితాలను రచయిత కళ్లకు కట్టినట్లుగా చూపించరన్నారు. భౌగోళిక పరిస్థితుల పరంగా అంత పెద్ద ప్రాజెక్టు ఆ ప్రదేశంలో నిర్మిస్తే భూకంపాలకు దారితీస్తుందని కేంద్ర సంస్థలు హెచ్చరికలు జారీచేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. భూ నిర్వాసితులకు సరైన న్యాయం జరగలేదన్నారు. మల్లన్నసాగర్‌లో భూమిని కోల్పోయిన ఒక రైతు తన ఇంట్లో తానే చితి పేర్చుకొని చనిపోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. నిర్వాసితులు ఎప్పటికి ఆత్మగౌరవంతో బతకలేకపోతున్నారని తెలిపారు. సమావేశంలో హన్మంతరెడ్డి, స్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల మృతి పట్ల హరీష్‌రావు దిగ్భ్రాంతి

**సిద్దిపేట రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ఇద్దరూ మహిళా కూలీలు ఉపాధి హామీ కూలీ పనికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు గురువారం విచారం వ్యక్తం చేసి వారి మృతి పట్ల సంతాపం తెలిపారు. సంఘటన దురదృష్టకరమని మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గాయపడిన క్షత గాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు తప్పని సరిగా జీవిత బీమా వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు.



ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిస్తున్న దృశ్యం

**ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ప్రహరీగోడ కూల్చారంటూ**

## మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యా యత్నం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఇంటి ప్రహరీగోడ నిర్మాణాన్ని ఎలాంటి నోటీసులు, సమాచారం ఇవ్వకుండా కూల్చివేశారంటూ బాధితులు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని 12వ వార్డుకు చెందిన పసుపునూరి నిర్మల, కుమారులు స్వామి, పూర్ణచంద్ ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించగా కార్యాలయం ఆవరణలో ఉన్న వారు అడ్డుకున్నారు. దీంతో ప్రాణనష్టం తప్పింది. గతంలోనూ ప్రహరీగోడను కూల్చివేశారని బాధితులు తెలిపారు. తిరిగి నిబంధనల ప్రకారం ప్రహరీ గోడ నిర్మించుంటే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే కూల్చివేశారని తెలిపారు. ఈ విషయంలో కమిషన్ కలగచేసుకొని సోమవారం సంఘటన స్థలాన్ని పరిశీలిస్తానని చెప్పడంతో బాధితులు శాంతించారు. ఇంటి ప్రహరి గోడను కౌన్సిలరే చెప్పించ కూల్చివేయించారని ఆరోపించారు.

### నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడంతోనే కూల్చి వేశాం

**మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్**

ఈ సందర్భంగా కమిషన్ అశ్రిత్‌కుమార్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై ప్రహరి గోడ నిర్మించడంతోనే గతంలో కూల్చి వేయడం జరిగిందన్నారు.మళ్లి తిరిగి నిబంధనలకు విరుద్ధంగా ప్రహరి గోడ నిర్మించడంతో కూల్చి వేడయం జరిగిందన్నారు. మున్సిపల్ పరిధిలో ఎక్కడ కూడా ఇక నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఇండ్లు,ప్రహరి గోడలు నిర్మిస్తూ చూస్తూ ఉరుకోమని హెచ్చరించారు.

## లెక్కింపునకు నోచుకోని ఏడుపాయల హుండీ

**పాపన్నపేట, జనవరి 30, ప్రభాతవార్త:**

తెలంగాణలో అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ హుండీ లెక్కింపుకు నోచుకోలేదు. దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం మాఘ అమావాస్య, మహా శివరాత్రి జాతర ముగిసిన మురుసటి రోజు ఏడుపాయల హుండీని లెక్కించాల్సి ఉంటుంది. మిగతా రోజుల్లో 60 నుంచి 70 రోజులు ముగిసాక హుండీని లెక్కిస్తూ ఉంటారు. అయితే ఈసారి మాత్రం మాఘ అమావాస్య ముగిసినా హుండీ లెక్కింపునకు నోచుకోలేకపోయింది. ఆలయ ఈఓగా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించాక నిబంధనలు తుంగలో తొక్కుతూ ఇష్టారీతిగా విధులు నిర్వహిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. గతంలో రెండు పర్యాయాలు హుండీలను పగలకొట్టి దొంగలు చోరీచేయగా ఓమారు గర్భగుడిలోకి దుండగులు చొరబడి హుండీలోని బంగారు, వెండి ఆభరణాలతోపాటు పెద్దఎత్తున నగదు తస్కరణకు గురైన విషయం పాఠకులకు విదితమే. ఇటీవల ఆలయ ఈఓగా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించాక హుండీ చోరికి గురైంది. హుండీ చోరికి గురైనట్లు తెలిసినా ఆలయ ఈఓ చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది.ఆలయ హుండీలు తరుచూ చోరికి గురవుతుండటంతో భక్తులు విచారం వ్యక్తం చేస్తూ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**అలంకరణకు నోచుకోని అమ్మవారి ఆభరణాలు...**

భక్తులు మొక్కులను తీర్చుకునేందుకు అమ్మవారికి అందించిన ఆభరణాలు ఉత్సవాల్లో అమ్మవారికి అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉండగా మాఘ అమావాస్య పర్వదినం రోజులు అమ్మవారిని ఆభరణాలతో అలంకరించకుండా లాకర్లలో పెట్టి ఉత్సవాలను తూతూ మంత్రంగా నిర్వహించారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ విషయమై ఈఓ చంద్రశేఖర్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరే ప్రయత్నం చేయగా ఈఓ అందుబాటులోకి రాకపోవడంతో ఆలయ జూనియర్ అసిస్టెంట్ సూర్య శ్రీనివాస్‌ను వివరణ కోరగా అమ్మవారికి ఆభరణాలతో అలం కరించిన విషయం వాస్తవమే అని, అయితే భద్రత కారణాలతో ఆభరాణాలతో అమ్మవారిని అలంకరించ లేదని, పలు కారణాలతో హుండీని లెక్చించలేదని, త్వరలో చోరికి గురైన ఆలయ హుండీ (ఫైల్ ఫోటో) దృశ్యం హుండీని లెక్కిస్తామని వివరణ ఇచ్చారు.




చోరికి గురైన ఆలయ హుండీ (ఫైల్ ఫోటో)




కుకునూరుపల్లి పాఠశాలలో మాట్లాడుతున్న ఎసిపి పురుషోత్తంరెడ్డి

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**గజ్వేల్ ఎసిపి పురుషత్తంరెడ్డి**

**కొండపాక, జనవరి 30, ప్రభాతవార్త :** మద్యం తాగి వాహనాలు నడపరాదని పిల్లలు తల్లిండ్రులకు చెప్పాలని గజ్వేల్ ఎసిపి పురుషోత్తంరెడ్డి అన్నారు. గురువారం కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం, ఎంఈఒ బచ్చలి సత్తయ్య అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు, గ్రామసు_తలకు, వాహనదారులకు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలపై అవగహన కల్పించారు. నేటి విద్యార్థులే రేపటి వాహన చోదకులని వారు ఇప్పటి నుండే రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలపై అవగహన కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ దరించాలని, కారు డ్రైవింగ్ చేసే వారు తప్పని సరిగా సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. విద్యార్తులు వారు ఇండ్ల డ్రైవింగ్ చేసే వారికి జాగ్రత్తల గురించి వివరించారు. అంతకు ముందు తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, ఎంఈఒ శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్ కుమార్‌చారి, కొమ్ము విజయ్, జంజీరపు నర్సింలు, కొమ్ము వెంకటరమణ, కార్యదర్శి స్వప్న, రేపాక స్వామి, భానుచందర్, గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంతకు ముందు ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి పోలీసులు గ్రామంలోని రాజీవ్ రహదారిపై ర్యాలీ నిర్వహించారు.

## భవనం సీజ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

**సిద్దిపేట అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త :**




నిర్మాణంలో ఉన్న భవనాన్ని సీజ్ చేసిన దృశ్యం

సిద్దిపేట పట్టణంలోని హైదారాబాద్ రోడ్డు బావిస్‌ఖాన్ పూల్ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవన పనులు నిలిపివేయాని గురువారం మున్సిపల్ టౌన్‌ప్లానింగ్, జిల్లా టాస్క్‌ఫోర్సు అధికారులు పరిశీలించి సీజ్ చేశారు. 2019 చట్టంలోని సెక్షన్ 181 ప్రకారం భవనాన్ని సీజ్ చేయడం జరిగిందని కమిషన్ అశ్రిత్‌కుమార్ తెలిపారు. పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని కమిషనర్ అశ్రిత్‌కుమార్ హెచ్చరించారు.

## ఇంటి ప్రహరీగోడను కూల్చివేడయం సరికాదు : అత్తు

**సిద్దిపేట రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :**

ఎలాంటి అనుమతులు లేకుండా డబ్బులు కూడా పెట్టుకొని కట్టుకున్న ఇంటి ప్రహరి గోడను మున్సిపల్ సిబ్బంది ఏలా కూల్చివేస్తారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) ప్రశ్నించారు.మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గురువారం ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించిన బాధితులను పరామర్శించి విలేకరులతో మాట్లాడారు. ఇంటి ప్రహరి గోడ నిర్మాణానికి కౌన్సిలర్ డబ్బులు అడిగితే ఇవ్వకపోవడంతోనే మున్సిపల్ సిబ్బందితో కూల్చివేయించారని ఆరోపించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బాదితులు ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించడం బాధకరమన్నారు. మున్సిపల్ అధికారులు పెద్దోళ్లకో తీరు పేదోళ్లకో తీరులా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్‌లో బిఆర్ఎస్ పాలక వర్గం ఉండడంతోనే అరాచకపాలనకు అంతు తంతు లేకుండా పోయిందని అరోపించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పాలనకు ప్రజలు చమరగీతం పాడుతారని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు గయాజుద్దీన్, నజ్జ, ఫయాజుద్దీన్ తదితరులు ఉన్నారు.

## గంజాయి స్మగ్లర్‌లపై పోలీసుల ఉక్కుపాదం

**-32 కిలోల ఎండు గంజాయి స్వాధీనం**

**మునిపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:** గంజాయి స్మగ్లర్‌లపై మునిపల్లి, సిసియస్ పోలీసులు ఉపరేషన్ నిర్వహించి ఉక్కుపాదం మోపారు. గురువారం పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు మాట్లాడుతూ ఈ నెల 30 ఉదయం 10 గంటల ప్రాంతంలో కొండాపూర్ సిఐడి వెంకటేశ్, మునిపల్లి ఎస్ఐ యం రాజేష్ నాయక్, తమ సిబ్బందితో పాటు సిసియస్ సిబ్బందితో కలిసి మునిపల్లి పోలీసు ఠాణా పరిధిలోని కంకోల్ టోల్ ప్లజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న తరుణంలో ముంబయి నుంచి హైద్రాబాద్ వైపు వెళుతున్న వైట్ కలర్ మహీంద్రా బోలెరో వాహనాన్ని తనిఖీ చేయగా వాహనంలో డ్రైవర్ సీటు వెనుకాల ప్రత్యేకంగా క్యాబిన్ ఏర్పాటు చేసుకుని 32 కిలోల ఎండు గంజాయిని (8 ప్యాకెట్‌లలో) గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. గంజాయిని తరలిస్తున్న బికాస్కుమార్మాలీ (32), దూకల్లెవసంత్బాదురావు (40), సునీల్ కుమార్ (34), హన్మంతామద్నా వా (52), సంతన్జాని (25), అక్షయ కుమర్ మంగో (25), రాజుకుమార్ (21)లను అదుపులోకి తీసుకోగా రావు సాహెబ్ గెనాకాలే, కృష్ణలు పరారీ అయినట్లు పోలీసులు వివరించారు.



పోలీసుల అదుపులో గంజాయి స్మగ్లర్లు

## వాసర్‌లో లక్ష్మణశక్తి పురాణ ప్రదర్శన

**సిర్గాపూర్, జనవరి 30, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వాసర్ గ్రామంలో కొలువన్న లక్ష్మీ ఆలయ వద్ద గ్రామస్థులు లక్ష్మణ శక్తి కథ పురాణాన్ని ప్రదర్శించారు. మాఘ అమావాస్య ఆరంభం రోజును పురస్కరించుకుని నిర్వహించిన పురాణం ప్రదర్శనను తిలకంచేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. గ్రామానికి చెందిన కళాకారులతో కలిసి సంప్రదాయ పద్దతిన రాతంత్రా జాగారం చేశారు. రామాయణంలోని కథ సారాంశాన్ని ఒకరు పాటల రూపంలో ఆలపించగా మరొకరు కథ సారాంశాన్ని ప్రజలకు వివరించారు. పురాణం కథ ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది.

## పోచమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే


బోరంచ పోచమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**మనూర్, జనవరి 30, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న శ్రీ బోరంచ నల్లపోచమ్మను గురువారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యేను ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయంల ఆర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్ మాజీ సర్పంచ్ పందరి, మాజీ ఉప సర్పంచ్ సునీల్, నాయకులు అశోక్, ఆంజనేయులు,రజాక్, ప్రభాకర్, తరుణ్, నరసింహులుయాదవ్, ప్రశాంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో కుష్టువ్యాధిపై అవగాహన


కుష్టువ్యాధి, పొగాకు నియంత్రణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**నిజాంపేట్, జనవరి 30, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నిజాంపేట్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం కుష్టువ్యాధి నిర్మూలన, పొగాకు నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్టవ్యాధి, పొగాకు నియంత్రణ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహాత్మా గాంధీ వర్ధంతి రోజు నుంచి 13 ఫిబ్రవరి వరకు కుష్టువ్యాధి నివారణ పక్షత్సవాలు జరుపుకుంటూ ఉంటామన్నారు. అందులో భాగంగా గురూరం పక్షోత్సవాలను ప్రారంబించామన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తామన్నారు. చర్మపై తెల్లని, ఎర్రని, రాగి వర్ణం కలిగిన మచ్చలు స్పర్శ్ జ్ఞానాన్ని కోల్పోయి ఉంటాయని, పరిపెరల్ నరాలలో నిప్పు, వాపు కలిగి ఉండటం ప్రధాన లక్షణాలుగా గుర్తించాలన్నారు. వ్యాధి లక్షణాలు గోచరిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చేరుకుని ఉచితంగా మందులను అందుకుని వ్యాధిని నయం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో కుష్టవ్యాధిపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధికారులు విష్ణువర్ధన్‌రెడ్డి, డాక్టర్ సుశీల, పరశురాం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ఐ

**సిర్గాపూర్, జనవరి 30, ప్రభాతవార్త:**
రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రయాణం చేస్తే ప్రమాదాలకు ఆస్కారాలు ఉండవని ఎస్ఐ వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్ఐ వెంకట్‌రెడ్డి రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వారి ఫోన్‌లకు సమాదానం ఇవ్వడం కాని, వారు పంపే మెస్సెజ్, లింక్‌లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రయాణం చేయాలన్నారు.

## గిరిజన పాఠశాలలో అధికారి రాత్రికి బస

**-విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం**


విద్యార్థులతో సహపంక్తి భోజనం చేస్తున్న గిరిజన సంక్షేమ అధికారి

**చౌటకూరు, జనవరి 30, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని బొమ్మారెడ్డిగూడెంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా సంక్షేమ అధికారి అఖిలేష్‌రెడ్డి గురువారం రాత్రికి సందర్శించి రాత్రికి విద్యార్థులతో కలిసి రాత్రి బసచేశారు. ఈసందర్భంగా అధికారి అఖిలేష్‌రెడ్డి పాఠశాల పరిసరాలను, డైనింగ్ హాల్‌ను, కిచెన్ షెడ్‌ను, స్టోర్‌రూంను పరిశీలించారు. కొత్తగా ఏర్పాటుచేసిన ఆరప్లాంట్, టాయిలెట్స్ అవసర మని విద్యార్థులు అధికారిదృష్టికి తీసుకుపోయారు. సమస్యను ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని విద్యార్థులకు అధికారి భరోసా కల్పించారు. క్రమశిక్షణతో విద్యను అందుకోవాలని విద్యార్థులకు అధికారి సూచించారు. కార్యక్రమంలో వసతి గృహం మేట్రన్ శోభ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతా

**జగదేవ్‌పూర్, జనవరి 30, ప్రభాతవార్త:**
మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజక వర్గం ఎమ్మెల్సీగా తనను గెలిపించినట్లయితే నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ చిన్న కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియాసమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీస్థానానికి తాను పోటీ చేస్తున్నట్లు వివరించారు. చట్టసభల్లో ప్రజాసమస్యలపై ప్రశ్నించేందుకు తనను ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. సమావేశంలో రామచంద్రారెడ్డి, నర్సింహారెడ్డి, రాంరెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ చిన్న కృష్ణారెడ్డి

# జాతిపిత మహాత్మాగాంధీకి ఘననివాళి


గాంధీకి నివాళులు అర్పిస్తున్న బిఆర్ఎస్ నేత ఆదర్శ్‌రెడ్డి


నివాళులు అర్పిస్తున్న మాజీఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


గాంధీకి నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు


నివాళులు అర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు


గాంధీ విగ్రహానికి నివాళులు


గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం


నివాళులు అర్పిస్తున్న మంత్రి దామోదర్

**రామచంద్రాపురం, జనవరి 30, ప్రభాతవార్త:**
జాతిపిత మహాత్మాగాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకుని భారతీనగర్ డివిజన్‌పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీ వద్దగల మహాత్మాగాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ రాష్ట్రనేత వెన్నవరంఆదర్శ్‌రెడ్డి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కాలనీడైరెక్టర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్‌లో...**

**నారాయణఖేడ్ టౌన్, జనవరి 30, ప్రభాతవార్త:**
గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పట్టణంలోని గాంధీవిగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు, నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు పరమేష్, రామ్‌సింగ్, విఠల్‌రావుపాటిల్, జంగం శ్రీనివాస్, నజీబ్, అభిషేక్ శెట్కార్, ముజామిల్, లాయక్, ఉబడ్, గోపాల్, నరసింహులుయాదవ్, వెంకన్న, సంగప్ప, యాకూబ్, శ్యామ్, రాజునాయక్, రాములునాయక్, దత్తు, రాజు, సల్మాన్, సిద్దు, గోపి, కోణం ఆంజయ్య, నారాయణ, నరసింహాగౌడ్, గంగారెడ్డి, శ్రీధర్‌పాటిల్, మచ్చేందర్, బాలరాజ్‌సాగర్, ప్రశాంత్‌సాగర్, శంకర్‌నాయక్, సర్దార్ నాయక్, శ్రీకాంత్, సాయియాదవ్, సలీం, సురేష్, మల్లేష్, చింటూ, కర్ణం రాజు, వెంకటేశం పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో...**

**అల్లాదుర్గం, జనవరి 30, ప్రభాతవార్త:**
జాతిపిత వర్ధంతిని పురస్కరించుకుని మండలకేంద్రమైన అల్లాదుర్గంలోని బస్టాండ్ ఆవరణలోని గాంధీవిగ్రహానికి భారతీయజనతాపార్టీ నాయకులు గురువారం నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి దామోదర్ నివాళులు...**
రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి సి.దామోదర్ రాజ నర్సింహా తన స్వగృహంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.

**నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు..**
గాంధీవర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మండలకేంద్రమైన అల్లాదుర్గంలో గాంధీవిగ్రహానికి పూలమాలలువేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీసర్పంచులు, మాజీఎంపిటిసి సభ్యులు, నాయకులు, జాగృతినాయకులు అంజియాదవ్, దశరథ్, సయ్యద్, కృష్ణగౌడ్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు రజనీకాంత్, మోహన్‌రాథోడ్, యువనాయకులు పవన్‌కుమార్, సూర్యకుమార్, అశోక్‌గౌడ్, నర్సప్ప, రెడ్డిపల్లి నర్సింలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:**
మహాత్ముని వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు గాంధీవిగ్రహానికి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీచైర్మన్‌లు గుండప్ప, రామకృష్ణరెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు అల్లాడి నర్సింలు, తంజీమ్, జహీరాబాద్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టునారాయణ, వెంకటేశం, నర్సింలు, సంజీవ్‌రెడ్డి, నాయకులు మచ్చేందర్, యాకూబ్, నామ రవికిరణ్, బండి మోహన్, అబ్దుల్లా, ముర్తుజా, తులసి, చంద్రయ్య, బరూర్ దత్తాత్రి, జుబెర్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**టేక్మాల్‌లో...**

**టేక్మాల్, జనవరి 30, ప్రభాతవార్త:**
జాతిపిత వర్ధంతిని టేక్మాల్‌లో మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గాంధీవిగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సుధాకర్, సొసైటీ డైరెక్టర్ పాపయ్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సత్యనారాయణ, నాయకులు మజర్, అవినాష్, కిశోర్, సాగర్, శివ, లక్ష్మన్, తదితరులు పాల్గొన్నారు.

## మార్పును అందిపుచ్చుకోండి

**-ప్రొఫెసర్ కరుణాకర్ సూచన**

**పటాన్‌చెరు, జనవరి 30, ప్రభాతవార్త:**
పరిశ్రమ 5.0దిశగా పయనిస్తున్న ఈతరుణంలో వ్యాపారప్రక్రియల డిజిటలైజేషన్ అపారమైన మార్పులకు గురైందని, ఆమార్పును అందిపుచ్చుకుని విజయతీరాలను చేరుకోవాలని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) సెంటర్ ఫర్‌కేస్‌స్టడీ డైరెక్టర్ ప్రొఫెసర్ కరుణాకర్.బి సూచించారు. జీఎస్బీలోని మార్కెటింగ్ విభాగం ఆధ్వర్యంలో వ్యాపారవృద్ధి కోసం సామాజికవాణిజ్యంలో కృత్రిమమేధస్సును ప్రభావంతంగా వినియోగించడం అనే అంశంపై నిర్వహిస్తున్న రెండురోజుల యాజమాన్యవికాస కార్యక్రమం (ఎండీపీ)ని గురువారం ఆయన జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించారు. వ్యవస్థాపకులు, వ్యాపార నాయకులు, మార్కెటర్లు, మేనేజర్లు, ముఖ్యంగా చిన్న, మధ్యతరహా, అనధికారికరంగాలలో పనిచేస్తున్న వారితో సహా విభిన్న వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చేలా ఈయాజమాన్యవికాస కార్యక్రమాన్ని రూపొందించారు. వ్యాపార కార్యకలాపాలను వృద్ధి చేయడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటుచేసిన కార్యక్రమం శుక్రవారంకూడా కొనసాగనున్నది. ఇందులో పాల్గొన్నవారికి ఆయా అంశాలపై విస్తృత అవగాహన ఏర్పరచడమేగాక, ఇతరసంస్థల ప్రతినిధులతో పరిచయాలు పెంచుకోవడానికి కూడా ఉపకరిస్తోంది. ఈప్రారంభోత్సవంలో ఎండీపీ నిర్వాహకుడు ప్రొఫెసర్ యు.దేవీప్రసాద్, మార్కెటింగ్ చైర్ డాక్టర్ దేవికరాణిశర్మ, పలువురు అధ్యాపకులు, దాదాపు 40మంది ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం


మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**జగదేవ్‌పూర్, జనవరి 30, ప్రభాతవార్త:**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి గురువారం మండలకేంద్రంలో జగదేవ్‌పూర్ ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగకు దేశంలోనే అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు రావడం గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మచ్చ బాబు, మహేష్, తుర్కపల్లి నాగరాజు, మచ్చ అశోక్, గడ్డం ఉపేందర్, రాజు, యాదగిరి, రాజు, మచ్చ హరిప్రసాద్, గడ్డం భాను, శ్రీధర్, అరవింద్, మహేష్, చక్రి, ప్రణయ్, రవి, వంశీ పాల్గొన్నారు.

## బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

**-టియు జెఏసి డిమాండ్**


గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టియుజెఏసి నాయకులు

**గజ్వేల్ టౌన్, జనవరి 30, ప్రభాతవార్త:**
గద్దర్‌ను అవమానించేవిధంగా మాట్లాడిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని, అలాగే అతన్ని పదవి నుండి బర్తరఫ్ చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. గురువారం టియుజేఏసి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి గజ్వేల్ అంబేద్కర్ భవన్‌లో గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 250 గజాల స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని, స్మృతి భవనం ఏర్పాటు చేయాలన్నారు. 20లక్షల ఆరోగ్యబీమా పథకం అమలు చేయాలని, 30వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డోలక్ యాదగిరి, టియుజేఏసి ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, కోశాధికారి చంద్రన్నప్రసాద్, ఉపాధ్యక్షులు అంజలి, పెద్ద యాదగిరి, రాష్ట్ర నాయకులు గంగిరాజు, రాజయ్య, మహ్మద్ సుల్తానఉమర్, కొమ్ము శంకర్, లలిత, పుట్ట రాజు, తాటి నాగభూషణం, కాళిదాసు, శారద, గోదావరి, చంద్రకళ, సుజాత, నరసింహ, యాదగిరి, నరేష్, యాదయ్య, వెంకట్, కనకప్రసాద్, నాగరాజు పాల్గొన్నారు.

## ఆరోగ్యం కోసం వ్యాయమం తప్పనిసరి

**చిన్నశంకరంపేట, జనవరి 30, ప్రభాతవార్త:**
ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయమం చేయాలని చిన్నశంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శశిధర్ తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో వైద్యసిబ్బంది విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులకు గుండె, కంటిపరీక్షలను నిర్వహించిన వైద్యులు విద్యార్థులకు పలుసూచనలుచేశారు. కార్యక్రమంలో వైద్యులు సీతారాములు, సంతోషి, అధ్యాపకులు ఉన్నారు.

## విద్యార్థి దశ నుంచే కష్టపడి చదవాలి

**చిన్నశంకరంపేట, జనవరి 30, ప్రభాతవార్త:**
భవిష్యత్తులో ఉన్నతస్థానం సంపాదించాలంటే విద్యార్థిదశనుంచే కష్టపడి చదవాలని మండల విద్యాధికారిణి పుష్పవేణి తెలిపారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవాలని సూచించారు. విద్యార్థులందరూ తోటివారితో కలిసిమెలసి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# తండాల్లో పాత పంటల జోరు

**-ఆకట్టుకున్న లంబాడి మహిళల నృత్యాలు**


లంబాడీ నృత్యాల చేస్తూ పాత పంటల జాతరను స్వాగతం పలుకుతున్న మహిళా రైతులు

**జహీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని అర్జున్‌నాయక్‌తండా, మూడ్ తండాలకు గురువారం చేరుకున్న పాతపంటల జాతరను లంబాడి మహిళలు తమ సంప్రదాయ పద్ధతులతో లంబాడి నృత్యాలుచేస్తూ పాత పంటల జాతరకు ఘనంగా స్వాగతంపలికారు. నియోజక వర్గంలోని న్యాల్‌కల్‌మండలంలోని వడ్డి గ్రామంలో సంక్రాంతి పర్వదినం రోజున డిడిఎస్ ఆధ్వర్యంలో 25వ పాతపంటల జాతర ప్రారంభం అయి న్యాల్‌కల్, ఝరసంగం, కోహీర్ మండలాల గుండా జహీరాబాద్ మండలంలోని అర్జున్‌నాయక్ తండా, మూడ్ తండాలకు గురువారం చేరుకుంది. పాత పంటల విత్తనాలతో అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లను తండాల మహిళలు, రైతులు పూజా కార్యక్రమాలు నిర్వహించి నృత్యాలు చేస్తూ, జానపద గేయాలు ఆలపిస్తూ జాతరను సాదరంగా ఆహ్వానించారు. ఆయా తండాలలోని వీధుల గుండా నిర్వహించిన ఊరేగింపు చూపురులకు కనువిందు చేసింది. డిడిఎస్ కార్యకర్త చాందిబాయి మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా చిరుధాన్యాల పంటలను సాగుచేసుకుంటూ ఆపంటల ఆహారంతో తినేభోజనంతో ఆరోగ్యంగా ఉన్నామని, ఆసుపత్రుల జాడ చూడాల్సిన అవసరం తమకు రాలేదని ఆనందం వ్యక్తంచేశారు. ప్రతి రైతు తమకుగల వ్యవసాయ భూమిలో కొంతయినా, పాతపంటలు (జొన్న, సజ్జ, రాగులు, తైదలు, తొగరి, పెసర, మినుతు, బెబ్బర్లు) సాగు చేయాలని, పాత పంట ధాన్యాల్లో పోషక విలువలు అధికంగా ఉంటాయని గుర్తుచేశారు. రసాయన ఎరువులతో కాకుండా పెంట ఎరువులతో పాతపంటలను సాగుచేసుకోవచ్చని, ఫలితంగా విత్తనాలు కల్తీ కావని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పాతపంటల ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిడిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.దివ్య, జాతర కో-ఆర్డినేటర్లు వినయ్‌కుమార్, మంజుల, డిడిఎస్ సిబ్బంది అల్లోల్ నర్సమ్మ, జనరల్ నర్సమ్మ, చిన్న నర్సమ్మ, చుక్కమ్మ, చంద్రమ్మ, విజయలక్ష్మి, శ్రీలయ, నర్సిములు, ప్రహ్లాద్, బాలయ్య, డిడిఎస్-కెవికె పశుసంవర్ధక శాస్త్రవేత్త కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయకమిటీ చైర్మన్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మనూర్, జనవరి 30, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని బోరంచ గ్రామానికిచెందిన పోచమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ శమ్మయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స అందుకుని ఇంట్లో విశ్రాంతితీసుకుంటున్నట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గురువారం ఇంటికివెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు విఠల్‌రావుపాటిల్ మాజీ సర్పంచ్ పందరి, మాజీ ఉపసర్పంచ్ సునీల్, నాయకులు అశోక్, ఆంజనేయులు, రజాక్, ప్రభాకర్, తరుణ్, నరసింహులుయాదవ్, ప్రశాంత్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని పదవి నుండి తొలగించాలి

**-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**


గద్దర్ జయంతి ఉత్సవ వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, జనవరి 30, ప్రభాతవార్త:**
ప్రజాయుద్ధ నౌక గద్దర్‌పై అసంబద్ధ, అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్‌ని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి పదవినుండి తొలగించాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. గురువారం గజ్వేల్ అంబేద్కర్‌విగ్రహం వద్ద గద్దర్ జయంతి ఉత్సవ వాల్‌పోస్టర్ విడుదలచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన మంత్రిపదవిలో ఉన్న బండి సంజయ్ రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడడం పట్ల మండిపడ్డారు. శుక్రవారం హైద్రాబాద్ రవీంద్రభారతిలో జరిగే గద్దర్ జయంతి సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, డిబిఎఫ్ కార్యదర్శి బ్యాగరి వేణు, మండల అధ్యక్షుడు చంద్రం, మల్లేశం, యాదగిరి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మార్పు కోసం యువత ముందుకు రావాలి


సమావేశంలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్

**చిన్నశంకరంపేట, జనవరి 30, ప్రభాతవార్త:**
సమాజంలో మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ అన్నారు. గురువారం మండలపరిధి అంబాజీపేటలో నిర్వహించిన కార్యకర్తల అవగాహన సదస్సులో మాట్లాడుతూ జరగబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ పోటీచేస్తుందని తెలిపారు. ప్రజారాజ్యంపార్టీ నుండి అభ్యర్థులు అన్నిస్థానాల్లో పోటీచేస్తారని, గ్రామస్థాయినుండి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో పడేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజారాజ్యం పార్టీకి ప్రజలు ఆదరణ చూపిస్తున్నారని, ప్రజలకు మంచిచేయాలంటే యువత ముందుకురావాలన్నారు. కార్యక్రమంలో శ్యాంరావు, థామస్, కరుణాకర్, ఉదయ్‌కుమార్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలకు హజరు కావాలి

**చిన్నశంకరంపేట, జనవరి 30, ప్రభాతవార్త:**
విద్యార్థులు తప్పనిసరిగా పరీక్షలకు హాజరుకావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శశిధర్ అన్నారు. కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించిన పర్యావరణ పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం హజరయ్యారని ప్రిన్సిపల్ తెలిపారు. నేడు ఇంటర్ ప్రథమ సంవత్సరం వారికి ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష, రెపు ద్వితీయ సంవత్సరం వారికి ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయని, ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. ఫిబ్రవరి 3-23వ తేది వరకు ఇంటర్మీడియట్ విద్యామండలి నిర్వహించే ప్రయోగశాల పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు.



మనోహర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న ఈటల రాజేందర్

## మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

**-బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్**

**గజ్వేల్, జనవరి 30 (ప్రభాతవార్త):** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ దిశానిర్దేశం చేసినట్లు పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం మల్కాజిగిరి ఎంపి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్‌ను హైద్రాబాద్‌లోని తన నివాసంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బిజెపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి నాయకులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, పార్టీలో పెద్దఎత్తున చేరికలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల బిజెపి పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన మనోహర్‌యాదవ్‌ను ఈటల రాజేందర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ నాయకులు మాద్గురి నరసింహ, నాయిని సందీప్‌కుమార్, మంద వెంకట్, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హామీలు నెరవేర్చేవరకు నిరసనలు : బిఆర్ఎస్

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:**



గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 420 రోజులు గడిచినా అమలు చేయకుండా పేదలను మోసం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, నాయకులు గుండు భూపేష్, పాల సాయిరాం అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి వారు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వానికి హామీలు అమలు చేయడానికి జ్ఞానోదయం కలిగించాలని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో గల గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు నిరసనలు వ్యక్తం చేస్తూనే ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోరి కల్వర్టుకు మరమ్మతు పనులు



మోరి కల్వర్టు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న జంగం రమేష్‌గౌడ్

**గజ్వేల్, జనవరి 30 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో కొన్ని నెలలుగా మురికికాల్వ కల్వర్టు కూలిపోవ డంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు అయ్యప్పనగర్ కాలనీవాసులు 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జంగం రమేష్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూం కుంట నర్సారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన నర్సారెడ్డి మోరి కల్వర్టు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మున్సిపల్ అధికారు లకు తెలపడంతో గురువారం మోరి కల్వర్టు పనులను ప్రారంభించారు. సమస్య తెలుపగానే స్పందించిన వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ జంగం రమేష్ గౌడ్‌కు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిలకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో అయ్యప్పనగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి మోతె వీరారెడ్డి, కోశాధికారి దుర్గం వేణుగోపాల్, సహాయ కార్యదర్శి అలివేలు నారాయణరెడ్డి, జంగం బలరాంగౌడ్, అభి, శరణప్ప పాల్గొన్నారు.

## కూలీల మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

**హుస్నాబాద్ రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :** గోవర్ధనగిరి గ్రామం లో గురువారం ఉపాధి హామీ కూలీ పనుల్లో తల్లి,కూతుళ్ల దుర్మరణం పట్ల మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబందించిన వివరాలను అధికారుతోపాటు గ్రామానికి చెందిన వారిని అడిగి తెలుపుకున్నారు. ఈ ఘటనకు బాద్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా రావాల్సిన ఇన్సూరెన్స్‌ను త్వరగా ఇప్పించాలని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాదితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## కూలీల మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్**

**హుస్నాబాద్ రూరల్, అక్కన్నపేట, జనవరి 30, ప్రభాతవార్త :** ఉపాధి కూలీల మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిబిఎఫ్(దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి హామీ కూలీకి వెళ్లి మృతి చెందిన సరోజన, మమత కుటుంబాలతోపాటు గాయపడి చికిత్స పొందుతున్న కూలీలను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగుతున్న పను లపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇద్దరు మృతి చెందారని అన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం న్యాయ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఇద్దరు కూలీలు మృతి, ఐదుగురికి గాయాలైనా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ఘటనా స్థలాన్ని సందర్శించక పోవడం సిగ్గుచేటన్నారు. మంత్రి కలెక్టర్‌లు వారి కుటుంబాలను పరా మర్శించి మృతి చెందిన కూలీలకు రూ 25లక్షల పరిహారంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.గాయాలై ఎంజిఎంలో చికిత్స పొందుతున్న బాదితులకు రూ 5లక్షల నష్టపరిహారంతో పాటు స్వల్ప గాయాలైన ప్రతీ కూలీకి పూర్తిగా ప్రభుత్వంమే వైద్యకర్చులు బరించాలన్నారు. బాధితులందరికి వంద రోజుల ఉపాధి కూలీని సైతం అందించాలన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఉపాధి కూలీ అనే లింకును తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి నేతలు శ్రీహరియాదవ్,ఐలయ్య,వేణుతో పాటు తదితరులు ఉన్నారు.



బాధితుల వివరాలు తెలుసుకుంటున్న నాయకులు

# రెవెన్యూ డివిజన్ సాధించేవరకు పోరాటం ఆగదు

**చేర్యాలలో అఖిలపక్ష జెఎసి నాయకుల మహాధర్నాలో నేతలు**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి

**చేర్యాల, జనవరి 30, ప్రభాతవార్త :** చేర్యాలకు ఒక చరిత్ర ఉందని అది పోరాటాలకు మారుపేరని అఖిల పక్ష జెఎసి నాయకులు అన్నారు. గురువారం చేర్యాల అఖిలపక్ష జెఎసి చైర్మన్ వకుళాభరణం నర్సయ్యపంతులు ఆధ్వర్యంలో తలపెట్టిన మహా ధర్నాకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఉపా ధ్యాయుల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, బిజెపి రాష్ట్ర కమిటీ మెంబర్ కెవిఎల్ఎన్‌రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆముదాల మల్లారెడ్డి పాల్గొని పాత గాంధీసెంటర్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం జరిగిన సమా వేశంలో పాల్గొని మట్లాడారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ, చేర్యాల రెవెన్యూ డివిజన్ చేయాలని ఇది ప్రజల న్యాయమైన కోరికని అన్నారు. రెవెన్యూ డివిజన్ చేసేవరకు జేఏసి నాయకులు పోరాటం కొనసాగించాలని చెప్పారు.త్వరలో బడ్జెట్ సమావేశాలు ఉంటాయని శాసనమండలిలో రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రస్తావిస్తానని తెలి పారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రజలను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయొద్దని తెలిపారు.

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లా డుతూ, ఉద్యమాలు, ప్రాణత్యాగాల్లో లెక్కచేయని గడ్డ చేర్యాలని అన్నారు. జేఏసి ఆధ్వర్యంలో శాంతి యుతంగా ఈ ప్రాంత సమస్యపై ఏర్పాటు చేసు కున్న సభకు అనుమతి ఇవ్వడానికి అధికారులు వెనక్కి పోతున్నారన్నారు. మనం ఏవర్గం, ప్రాంతం నుంచి వచ్చామోనన్నది ముఖ్యం కాదు ఆ ప్రాంత ప్రజల కోరికను తీర్చడానికి మాత్రమే పనితనం ఉండాల న్నారు. నేను ఈ కార్యక్రమానికి వస్తుంటే రావొద్దని రాజకీయకోణంలో అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. అసెంబ్లీలో రెవెన్యూ డివిజన్ సాధించేవరకు పోరా టం చేస్తానన్నారు. అంతకుముందు తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యేతో పాటు నాయ కులు పూలమాలలువేశారు.

**రెవెన్యూ డివిజన్ కాకుండా అడ్డుకున్నది వాళ్ళే...**

**సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**

గతంలో బిఆర్ఎస్ పార్టీ జనగామ ఎమ్మెల్యేగా ఉన్న భూబకాసూరుడు ముత్తిరెడ్డి చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కాకుండా అడ్డుకున్నాడని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆరోపిం చారు. అంతేకాకుండా చేర్యాల నియోజకవర్గం పోవ డానికి, వెనకబడటానికి కారణం పొన్నాల లక్ష్మయ్య తోపాటు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డే కారణమని ధ్వజ మెత్తారు. అదేవిధంగా అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ డివిజన్ చేస్తామని రేవంత్‌రెడ్డి హామీఇచ్చి మరిచాడన్నారు.ఇప్పటికైన కాంగ్రెస్ నాయకులు ఈ ప్రాంతానికి అన్యాయం చేయకుండా ప్రజల కోరిక మేరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన కోరారు. కార్య క్రమంలో జేఏసి నాయకులు చేర్యాల మాజీ ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, పూర్మ వెంకట్‌రెడ్డి, సుంకరి మల్లేశం, ముస్త్యాల బాల్‌నర్సయ్య, అనంతుల మల్లేశం, ఒగ్గురాజు, ముస్త్యాల బాల్‌నర్సయ్య, ముస్త్యాల నాగేశ్వర్‌రావు, జింకల పర్వతాలు, మంగోలు చంటి, పచ్చిమడ్ల సిద్దిరాములుగౌడ్, బూరగోని తిరుపతి, ఒగ్గు శ్రీశైలం, రాజేష్, తాండ్ర సాగర్ తదితరులు ఉన్నారు.



ఎన్‌సి.రాజమౌళిని సన్మానించి జ్ఞాపిక అందజేస్తున్న వార్డు ప్రజలు

## మాజీ చైర్మన్ రాజమౌళికి ఘన సన్మానం

**గజ్వేల్, జనవరి 30 (ప్రభాతవార్త):** రాష్ట్రంలోనే గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సి పాలిటీకి మంచి గుర్తింపు తెచ్చిన నేత మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అని ప్రజలు పేర్కొన్నారు. 18వ వార్డులోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వార్డు నాయకులు, ప్రముఖులు మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా ఘన సన్మానం చేయడం జరిగిందన్నారు. మా వార్డు కౌన్సిలర్‌గా రాజమౌళి ఎన్నికై వార్డు అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. అనంతరం సిరి యూత్ సభ్యులు ఫోటో ప్రేమ్‌తో పాటు వార్డు సభ్యులు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు రాజారాం, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లేశం, పిఆర్‌టియు రాష్ట్ర సహాయ అధ్యక్షుడు రామకృష్ణ, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, వెంకటేశ్వర ఆలయ బాధ్యులు లక్ష్మణ్, అత్తెల్లి రవి, విద్యాకర్, రవి, అశోక్, సంపత్, బాలమణి, వెంకటేష్, సిద్దిపేట జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్, అయిత సత్యనారాయణ, ఎఫ్ఎఫ్‌యు సభ్యులు, వెంకటేశ్వరస్వామి దేవాలయ సభ్యులు, వివిధ రంగాలకు చెందిన వారు పాల్గొన్నారు.

### బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలి : గుగులోతు శివరాజ్

**హుస్నాబాద్ టౌన్, అక్కన్నపేట, జనవరి 30,ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకంలో ఇద్దరి మృతికి బాధ్యులైన సంబందిత అధికారులను సస్పెండ్ చేయా లని సిపిఎం నాయకలు గుగులోతు శివరాజ్ డిమాండ్ చేశారు. గురువారం అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరిలో జరిగిన సంఘటనపై శివరాజ్ స్పందించి మాట్లాడుతూ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఇద్దరు మరణించడంతో పాటు మరొక్కరు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా మరికొంత మందికి గాయాలయ్యాయని ఆరోపించారు.ఈ ఘటనకు బాధ్యులైన ఎంపిడివో,క్వాలిటీ కంట్రోల్‌తో పాటు ఉపాధి హామీ అధికారులను సస్పెండ్ చేయడంతో పాటు మృతులకు 25లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించడం తో పాటు వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని గాయాలైన ప్రతీ ఒక్కరికి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలన్నారు.

### ఎన్‌వైకె ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలు

**చేర్యాల, జనవరి 30,ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా నెహ్రూ యువ కేంద్ర వారి ఆధ్వర్యంలో చేర్యాల,కొమురవెల్లి మండలాలలో మండల స్థాయి ఆటల పోటీలు గురువారం నిర్వహించారు.చేర్యాల పట్టణంలో వికాస్‌స్కూల్లో నిర్వహించిన అనంతరం ఆర్గనైజర్ ఏనుగుల నితీస్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని యువత క్రీడల్లో ఉన్నత స్థాయికి వెళ్ళి రాష్ట్ర,దేశ గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేయాలని కోరారు.కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఫిజికల్ ఎడ్యూకేషనల్ టీచర్లకు ప్రత్యే ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం క్రీడల్లో గెలిచిన వారికి స్పోర్ట్స్ కిట్స్,బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఎన్‌వైకె మిత్ర బృందం కొట్టె గణేష్,దాసరి శివకుమార్,నరేష్,వెంకటేష్,ఫరీద్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎన్‌వైకె బృందం

## అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

**-మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య**

**గజ్వేల్ టౌన్, జనవరి 30 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సి పాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య హెచ్చరించారు. గురువారం మున్సిపల్ పరిధి లో అనుమతులకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న పలు ఇంటి నిర్మాణాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఎవరైనా ఇంటి నిర్మాణం చేపట్టే వారు మున్సిపల్ కార్యాలయం నుండి అనుమతి పొంది నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఎవరైనా అనుమతులకు విరుద్ధంగా, అక్రమ నిర్మాణాలు చేపడితే మున్సిపల్ చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఓ శ్రీధర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారు

**నంగునూర్, జనవరి 30, ప్రభాతవార్త :** 420 హామీలతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసంన చేస్తుందని మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. గురు వారం మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైం దని నిరసిస్తూ గురువారం మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో రాక్షస పాలన సాగిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వేణుచక్రవర్తి, వెంకట్ రాజయ్య, నూనె కుమార్, శంబయ్య, రాకేస్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీకి ఘన నివాళి



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, జనవరి 30, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహాదేవుని మల్లికార్జున్, పార్టీ నాయకులు లింగంపల్లి కనకరాజు, కొయ్యడ శ్రీనివాస్, శ్రీనాథ్‌రెడ్డి, ఎరుపుల రాజు, జంగని రవి, లింగం, ఎల్లయ్య యాదవ్, రమేష్, శ్రీను, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

**చిన్నకోడూరు, జనవరి 30, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ ప్రజాపాలనపై అనుభవం లేని రేవంత్‌రెడ్డి అడ్డ గోలు హామీలు ఇచ్చి నెరవేర్చడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమ యం లో ఇచ్చిన హామీలను నెరవేర్చలంటూ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కామునిన శ్రీనివాస్, కాముని ఉమేష్‌ఛంద్ర, జంగిటి శ్రీనివాస్, గుండెల్లి వేణు, ఇట్టబోయిన శ్రీనివాస్, మేడి కాయల వెంకటేషం, గణేష్, కొలను రఘు,వాసుదేవాచారి, పంపరి కనకయ్య, బంక పోచయ్య, మన్నె అనంద్, కాల్వ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం



గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## మహాత్మా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిపించండి

**గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకుల వినతి**

**హుస్నాబాద్ రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధికారం లో ఉన్న అసమర్థ ప్రభుత్వం కళ్ల తెలిపించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయ కులు మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతి పత్రలు అందజేశారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్ అక్కన్నపేట మండలాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేయడంతో పాటు అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయడం తో పాటు ప్రజల సమస్యలు పట్టించుకోకుండా మూసుకుపోయిన ప్రభుత్వ కళ్లను తెరపించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలు అమలు చేస్తామని 420 హామీలు ఇచ్చిందని,నేటితో 420 రోజులు పూర్తయినా ఇవ్వకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన ప్రతీ హామీ అమలయ్యేలా పాలకులకు దారితో పాటు బుద్దిని ప్రసాదిం చాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు అన్వర్,మండల అధ్యక్షులు గంగం మదన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ ఆకుల రజితవెంకన్న, మాజీ వైస్‌చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్ రెడ్డి, అక్కన్నపేట మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు,మాజీ జడ్పిటిసి భూక్య మంగ,మాజీ మార్కెట్ చైర్మెన్ లింగాల సాయన్న,మాజీ ఎంపిటిసి లింగాల శ్రీనివాస్‌లతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నేతలు

**మర్కుక్, జనవరి 30 (ప్రభాతవార్త):** ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు.గురువారం మహాత్మగాంధీ వర్ధంతి సంద ర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తిచేసుకున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేద న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, మాజీ సర్పంచులు భాస్కర్, మాధవి రాజిరెడ్డి, గాయత్రి బాల్‌నర్సయ్య, మర్కుక్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, ఏఎంసి మాజీ డైరెక్టర్ పత్తి బాబు, మాజీ ఉపసర్పంచ్ అంజయ్య, నాయకులు సుధాకర్‌రెడ్డి,మహేష్ పాల్గొన్నారు.

### మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే వినతి



గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే

**చేర్యాల, జనవరి 30, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు 420 హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని ఏ ఒక్క హామీని అమలు చేయలేదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం సమర్పించారు. ఆయన తో మాజీ ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, వకుళాభరణం నర్సయ్యపంతులు, ముస్త్యాల బాల్‌నర్సయ్య, వంగ చంద్రారెడ్డి, తాజా కౌన్సిలర్ మంగోలు చంటి ఉన్నారు.

**ధూళిమిట్టలో...**

జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మండలంలోని తొర్నాల గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో విగ్రహానికి దండ వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోనెపల్లి రమేష్‌గౌడ్,పంగ పరుశ రాములు, రచ్చ శ్రీనివాస్,ఆకుల రాజు,షేక్ అనీఫ్,చొప్పరి రాజయ్య,రచ్చ బిక్షపతి,తిరుపతి,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**గజ్వేల్, జనవరి 30 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగుపల్లి గ్రామానికి చెందిన లింగనోళ్ల సత్తమ్మ(60) గురువారం ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలో ఉన్న చెరువులోపడి మృతిచెందింది. విష యం తెలుసుకున్న గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కారనయదర్శి నక్క రాములుగౌడ్ వెళ్లి ఆమె కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రాములుగౌడ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు చెరువులో పడి సత్తమ్మ మృతిచెందడం బాధాకరమన్నారు. మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకునేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రోడ్డు భద్రతపై ర్యాలీ

**మర్కుక్, జనవరి 30 (ప్రభాతవార్త):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాలలో భాగంగా మర్కుక్‌లో ఎస్ఐ దామోదర్ ఆధ్వర్యంలో మాజీ ప్రజా ప్రతినిధులు, విద్యార్థులతో రోడ్డుభద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు తెలుసుకోవాలని సూచించారు. ప్రతి సంవ త్సరం జనవరి నెలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఉంటాయని తెలిపారు. నెల రోజుల పాటు ప్రజలకు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలపై, రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు డ్రంక్ అండ్ డ్రైవ్, సీటుబెల్ట్ వాడకం, హెల్మెట్, అతివేగం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనం పత్రాలు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ భాస్కర్, వివిధ పార్టీల నేతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మర్కుక్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఐ దామోదర్

# ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలి

**బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



మహాత్మగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జనవరి 30 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు 6 గ్యారంటీలు, 420 హామీలను నెరవేరుస్తామని చెప్పి అధికారం వచ్చి నేటికి 14 నెలలుగడుస్తున్నా ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం గజ్వేల్ పట్టణంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడంతోపాటు విగ్ర హానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయడం చేతగాక పూటకో మాట, రోజుకో డైవర్షన్‌తో పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభు త్వం హయాంలో 6,47,479 నూతన రేషన్ కార్డు లను కెసిఆర్ ఇచ్చారని గుర్తుచేశారు. కుటుంబంలో ఎంత మంది ఉన్నా ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేశారన్నారు. కానీ ఏ రోజూ రేషన్ కార్డులు జారీ చేశామని కెసిఆర్ చెప్పుకోలేదన్నారు. ఇప్పుడున్న అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండానే ఇది ఒక చరిత్రాత్మకమైన కార్యక్రమమని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పడం సిగ్గుచేటన్నారు. ఏదిఏమైనా ప్రజల్లో కాం గ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, రానున్న ఎన్నికల్లో ఆపార్టీకి గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. మహాత్మగాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, నవాజ్‌మీరా, బెండె మధు, పంగ మల్లేశం, జాఫర్‌ఖాన్, కృష్ణా గౌడ్, గోపాల్‌రెడ్డి, అత్తెల్లి శ్రీనివాస్,బొగ్గుల చందు, బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, శ్రీధర్, నాయకులు నర్సింగరావు,ఆకుల దేవేందర్, గాలెంక నర్సింలు, భూపాల్‌రెడ్డి, ఆర్‌కె.శ్రీనివాస్, కటికె శ్రీను, ఆంజనేయులు, పాల రమేష్‌గౌడ్, ఉమర్, అహ్మద్, మద్ది నరేందర్, వాజిద్, కనక రాజు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీకి నివాళులు అర్పిస్తున్న నేతలు


మహాత్మునికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు


గాంధీకి వినతి పత్రం అందచేసిన బిఆర్ఎస్


నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు


నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం బాధ్యులు

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:**
భారతరత్న, జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని గాంధీవిగ్రహానికి కాంగ్రెస్‌నాయకులు నివాళులు అర్పించారు. పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**జాతిపితకు ఆర్యవైశ్య సంఘం నివాళులు...**
జాతిపిత వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతివేడుకలను జరుపుకున్నారు. పట్టణంలోని పురపాలక కార్యాలయ ఆవరణలోని గాంధీవిగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు రాజగోపాల్, ప్రధానకార్యదర్శి నామ రవికిరణ్, ఉపాధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్, కర్నెకోటి బాలచందర్, సహాయకార్యదర్శులు గంటాజి రాజగోపాల్, తులసీదాస్ గుప్తా, కార్యవర్గసభ్యులు, యువజనసంఘాల అధ్యక్షులు ఎల్గోయి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాగల్‌గిద్దలో...

**నాగల్‌గిద్ద, జనవరి 30, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని మండల పరిషత్ కార్యాలయం, రెవిన్యూ కార్యాలయాల్లో గురువారం గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఇంచార్జి తహసీల్దార్ శివకృష్ణ, ఎంపిడిఒ మహేశ్వరరావు ఏపిఒ మురళీకృష్ణ, టిఏలు విఠల్, మచందర్, సోనేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గాంధీకి వినతిపత్రం అందచేసిన బిఆర్ఎస్...**

**రాయికోడ్, జనవరి 30, ప్రభాతవార్త:**
మహాత్మాగాంధీవర్ధంతిని పురస్కరించుకుని రాయికోడ్‌లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో వరం వైస్ చైర్మన్ తుకారం, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అంజి, గ్రామ అధ్యక్షులు మల్లేశం, శంసన్, దేవదానం, బిచ్చప్ప, సిద్దప్ప, తుంకుల విఠల్, ఆర్.విఠల్, సందీప్‌స్వామి, సంగమేశ్వర్,సుక్కు,ఈరప్ప, రవి, రాములు, బేతయ్య, ధర్మారెడ్డి, రాజు, ఆరీఫ్ రమేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్‌లో...

**జగదేవ్‌పూర్, జనవరి 30, ప్రభాతవార్త:**
జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మండలకో-ఆప్షన్‌సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, గ్రామ బిఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, నాయకులు కనకయ్య, రొయ్యల కరుణాకర్, బుద్ద సత్యం, కొలిచెలిమి ఐలయ్య, కొంపల్లి మహేష్, బాలకిషన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్యసంఘం బాధ్యులు...**

**నారాయణఖేడ్ టౌన్, జనవరి 30, ప్రభాతవార్త:**
జాతిపిత వర్ధంతిని పురస్కరించుకుని ఆర్యవైశ్యసంఘం అనుబంధసంఘాల ఆధ్వర్యంలో గాంధీవిగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మునియాల మాణిక్‌ప్రభు, పట్టణ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు దారం కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు కోటగిరి సత్యనారాయణ, మండలాధ్యక్షులు ఆత్మకూరు రాజు, సంఘంనాయకులు పంతంగి రమేష్, బి.గంగయ్య,రతికంటిరవీందర్,గుజ్జల్‌వార్ సంతోష్, కోటగిరి ప్రభురాజ్,అర్ధంసురేష్,గంగచంద్రశేఖర్, కన్నయ్యగారిభూమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాకు అవమానం


జాతీయ జెండాను తీస్తున్న రెవెన్యూ సిబ్బంది

**చిన్నశంకరంపేట, జనవరి 30, ప్రభాతవార్త:**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈనెల 26న చిన్నశంకరంపేట మండలకేంద్రంలోని అమరవీరుల స్థూపంవద్ద జాతీయజెండాను ఆవిష్కరించారు. కానీ అక్కడ మాత్రం గురువారంవరకు జాతీయజెండా తలక్రిందులుగా ఎగురుతూనే ఉంది. ఈవిషయం తెలుసుకున్న తహసీల్దార్ మన్నన్ తలక్రిందులుగా ఎగురుతున్న జాతీయజెండాను తొలగించారు. కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు సాన సత్యనారాయణను ఆరాతీయగా జెండా ఎగురవేసిన తరువాత మధ్యాహ్నం జెండాను తీసివేశామని, మా పార్టీకి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. వారివద్ద ఉన్న జెండా ఆవిష్కరణ ఫోటోలను చూపించారు. ఈవిషయమై స్థానిక పోలీసులను ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. గుర్తు తెలియనివారు జాతీయజెండాను తలక్రిందులుగా ఎగురవేయడం అవమానమని, సంబంధితవారిపై పోలీసులు సిసి కెమెరాలను పరిశీలించి కఠినచర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

**చిన్నశంకరంపేట, జనవరి 30, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన చిన్నశంకరంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. చిన్నశంకరంపేట మాజీ సర్పంచి శంకరప్ప 33వ వర్ధంతి సందర్భంగా గురువారం పారిశుధ్య కార్మికులకు శంకరప్ప మనుమడు చంద్రశేఖర్ దుస్తులను అందించారు. కార్మికుల శ్రమను గుర్తించాలని, పారిశుధ్య కార్మికులు గ్రామంలో వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంగా ఉంచడంలో వారిపాత్ర కీలకం అని అన్నారు. అనంతరం శంకరప్పకు నివాళులు అర్పించారు.

## రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు అవగాహన


రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**మునిపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:**
మండలంలోని మహిళా డిగ్రి కళాశాలలో గురువారం విద్యార్థులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జహీరాబాద్ మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్ సంగం నరేష్, డెక్కన్ టోల్ ప్లాజా సేఫ్టీ మేనేజర్ నాగరాజులు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలని, నిబంధనలు ప్రతి ఒక్కరు పాటిస్తే రోడ్డుప్రమాదాలకు ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవి, సిబ్బంది, డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్**

**కొల్చారం, జనవరి 30, ప్రభాతవార్త:**
ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకంలో 2024-25 సంవత్సరానికిగాను మెదక్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండా సురేఖ అనుమతితో, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి ఆదేశాలతో కొల్చారంమండలానికి 9పనులకుగాను 28లక్షల నిధులను మంజూరు చేసినందుకు కొల్చారం మండల కాంగ్రెస్‌పార్టీతరపున వారికి ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ తెలిపారు. ఈ నిధులకు ప్రొసిడింగ్ ఇచ్చిన జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్, డీఆర్డీఏ పీడీ, ఇతర అధికారులకు, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డిలకు సైతం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈనిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు పూర్తి చేయాలని గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. అలాగే తుక్కాపూర్, కొల్చారం ఎంపీహెచ్ పాఠశాలలో టాయిలెట్ ప్రాబ్లం ఉందని తెలిసిన వెంటనే వాటికి 2లక్షలు రూపాయలు ఈనిధుల నుండి పెట్టడం జరిగిందని, గ్రామానికి రూ.2.50లక్షల చొప్పున సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గడిచిన 13నెలల్లో ఇటు సంక్షేమాన్ని, గ్రామాల అభివృద్ధిపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపిస్తూ అత్యధికంగా నిధులు మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## అనాథశ్రమంలో బియ్యం పంపిణీ

**సిద్ధిపేట అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త:**
ప్రజాహిత మానవ పరిరక్షణ కమిటీ తెలంగాణ ఆధ్వర్యంలో గురువారం సిద్ధిపేటలోని అనాథ ఆశ్రమంలో పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ఈసందర్భంగా రాష్ట్రచైర్మన్ పడగన రమేష్ మాట్లాడుతూ ప్రజాహిత మానవ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భవిష్యత్‌లో సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్, అశోక్‌రెడ్డి, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే

**కొమురవెల్లి, జనవరి 30, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కిష్టంపేటకు బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి నానమ్మ మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురువారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి

**సిద్ధిపేట అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త:**
వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు రత్నాకర్, గంప కృష్ణమూర్తి, చింత రాజేంద్రప్రసాద్, చకిలం రవి, మొరంశెట్టి కుమార్, బెజగామా రమేష్, శ్రీకాంత్, గంగప్రసాద్, ప్రశాంత్, అంబటిపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలు మరువలేం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 30, ప్రభాతవార్త:**
మహనీయుల త్యాగమే మనం పొందుతున్న స్వతంత్ర ఫలాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం, మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా పలుశాఖల సిబ్బందితో కలిసి అదనపుకలెక్టర్ రెండునిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా స్వాతంత్ర సాధనకు వారి ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అభివృద్ధి అధికారి మల్లేశం, ఎఒ ఫర్వీన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి వినతిపత్రం


గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

వెల్దుర్తి, జనవరి 30 ప్రభాతవార్త:
మండల కేంద్రమైన వెల్దుర్తిలోని మహాత్మాగాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణగౌడ్‌ల ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని, 420రోజుల పాలన పూర్తయినా 420హామీలను అమలుచేయలేదని అన్నారు. అందుకు గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్‌నాయకులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వాయిదాలు వేస్తూ రానున్న స్థానిక ఎన్నికలకు లబ్ధి కోసం హామీలు ఇస్తూ గొప్పలు చెప్పుకుంటున్నారని వారన్నారు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే నాలుగు పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రకటించి కేవలం మండలంలో ఒకేగ్రామానికి పరిమితం చేశారని వారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మోహన్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 420 హామీలు.. 420 రోజులు పూర్తి

**-మహాత్మాగాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకుల వినతిపత్రం**


గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**గుమ్మడిదల, జనవరి 30, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపల్ ఆఫీస్ వద్ద గాంధీవిగ్రహానికి వినతిపత్రం అందజేసి బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తంచేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి.. 420 రోజులు పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చినప్పటికీ, అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిం చారు. కాంగ్రెస్‌ప్రభుత్వం తక్షణమే ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలోమాజీసర్పంచ్‌లు రాజశేఖర్, హనుమంత్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వేణు, సంజీవరెడ్డి, మొగులయ్య, వెంకటేష్‌గౌడ్, మంద భాస్కర్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఎ.సంజీవరెడ్డి, ఆంజనేయులుయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, సత్యనారాయణ, వాసుదేవరెడ్డి, రవీందర్‌రెడ్డి, సదానంద రెడ్డి, గోపాల్ మురళి, మహేష్, సుధాకర్ రెడ్డి, భాస్కర్, ఎండి. గౌస్, చంద్రారెడ్డి, సత్యనారాయణ, యాదగిరి, సత్తయ్య, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ గాంధీవిగ్రహానికి వినతిపత్రం అందజేత


గాంధీవిగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కొల్చారం, జనవరి 30, ప్రభాతవార్త:**
420 కాంగ్రెస్‌ప్రభుత్వ హామీలపై నిరసిస్తూ భారతీయ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గురువారం గాంధీజీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. మాది ఉద్యమపార్టీ అని, అక్కడినుండి ఇక్కడి వరకు వచ్చామని.. ఇప్పుడు కూడా ప్రజలపక్షాన ఉద్యమం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, కరెంటు రాజాగౌడ్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొల్చారంలో ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గాంధీ విగ్రహానికి అందజేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిపై అనుచిత విమర్శలు చేస్తే సహించేది లేదని, తాము ఉద్యమ పార్టీ నుండి వచ్చామని, ఉద్యమాలుచేయడం కొత్తకాదని, ప్రజలతరపున పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. మండలపార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, రాజాగౌడ్‌లు మాట్లాడుతూ 420 కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీలు ఎక్కడ అమలు చేయలేదని, కేవలం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మాత్రమే కల్పించిందని, అది కూడా సమయానికి రాని బస్సులు, వచ్చిన బస్సులు కూడా కిక్కిరిసిపోతున్నాయని, దీనికి కూడా మహిళలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అన్ని నెరవేర్చాలని ఈసందర్భంగా డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ మనోహర్, ముత్యం ప్రవీణ్ కుమార్‌గుప్తా, మేదరి విఠల్, ఖదీర్, చౌరిగారి అశోక్, గ్యాస్ కృష్ణ, ఎర్రోళ్ల శ్రీనివాస్, వెంకటేశం, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి వినతిపత్రం


గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**పెద్దశంకరంపేట, జనవరి 30, ప్రభాతవార్త:**
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ గురువారం గాంధీవర్ధంతి సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ అబద్ధపుహామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ ప్రజలను అన్నివిధాలుగా మోసం చేస్తుందని విమర్శించారు. ఈకార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాణిక్‌రెడ్డి, సుభాష్, అంజయ్య, నరసింహులు, అశోక్, శ్రీనివాస్, వెంకట అశోక్, దుర్గయ్య, నాందేడ్ సాయిలు, నగేష్, శనిగరి సాయిలు, బేతయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

**పని చేసిన చోట చేసిన సేవలే గుర్తుంటాయి**



బదిలీపై వెళ్లిన తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**కొండపాక, జనవరి 30, ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని వారు పనిచేసిన చోట చేసినసేవలే మంచిపేరు తెస్తాయని తొగుట సిఐ లతీఫ్ అన్నారు. గురువారం కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి బదిలిపై వెళ్ళగా అయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ పాల్గొని మాట్లాడారు. పోలీసులకు, రెవిన్యూ అధికారులకు అవినాభావ సంబంధం ఉంటుందన్నారు. రెండు శాఖాలు కలిసి ఎన్నోపనులను నిర్వహించాల్సి వస్తుందని తెలిపారు. అనంతరం, ఎంఈఒ బచ్చలి సత్తయ్య, విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, దేవి రవీందర్, మండల ప్రత్యేకధికారి నాగరాజు, కందూరి ఐలయ్య, తదితరులు మాట్లాడుతూ తహసీల్దార్‌గా పనిచేసిన 15నెలల కాలంలో ప్రజలందరితో కలిసి మెలిసి ఉంటూ అందరికి అందుబాటులో ఉన్నాడని తెలిపారు. ఉద్యోగులు చేసిన సేవలను ప్రజలు ఎప్పుడు గుర్తుంచుకుంటారన్నారు. తక్కువ సమయంలో మంచిపేరు తెచ్చుకున్న అధికారిగా గుర్తింపుపొందడం అయనకే దక్కిందన్నారు. ప్రస్తుతం కుకునూరుపల్లి తహసీల్దార్‌గా పదవీబాధ్యతలు చేపట్టిన దండి సుజాత మాట్లాడుతూ మల్లికార్జున్‌రెడ్డికి సహకరించినట్లుగానే తనకు సహకరించాలని అమె కోరారు. ప్రజల సహకారం లేకుండా ప్రభుత్వ ఉద్యోగులు ఏమీ చేయలేరన్నారు. మల్లికార్జున్‌రెడ్డి తహసీల్దార్ లాగానే తాను అందరికీ అందుబాటులో ఉంటు ప్రజలకు సేవచేస్తానని తెలిపారు. ఈసందర్భంగా తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ కుకునూరుపల్లి మండలప్రజలు తనకు సహకరిస్తూ అభిమానించినందుకు అయన కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎక్కడకు వెళినా కుకునూరుపల్లి మండలప్రజలను గుర్తుంచుకుంటానన్నారు. కార్యక్రమంలో కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, నాయకులు బచ్చలి మహిపాల్, కిరణ్ కుమార్ చారి, రమేష్‌రెడ్డి, రెడ్డమైన రవీందర్, ఎఒ గోవిందరాజు, కార్యదర్శి స్వప్న, పాల్గొన్నారు.

**సర్వీస్ నుండి తొలగింపు ఉత్తర్వు**

శ్రీ మొహమ్మద్ ఆజమ్
E.No: 605140, విభాగం : TB-I, MRF లిమిటెడ్, MDK ప్లాంట్,
R/o. ఇం.నం.: 3-37, గ్రామం.: పెద్దాపూర్
మరియు ఇం.నం.: 6-1-44, అప్పర్ బజార్, సంగారెడ్డి, జిల్లా: SRD, PIN : 502291
రిజిస్టర్డ్ పోస్ట్‌చే Ack. Dueతో తేదీ: 31.01.2025
విషయం : తొలగింపు ఉత్తర్వు

1. RPAD చే DEకు జారీచేయబడిన 16.08.2024 తేదీ ఛార్జ్‌షీట్. 2. పోస్టల్ రశీదు RN105503907 1 IN తేదీ 17.08.2024 (శాశ్వత చిరునామా). 3. తిరిగి వచ్చిన, సెర్వ్‌కాని పోస్టల్ కవర్ (శాశ్వత చిరునామా). 4. పోస్టల్ రశీదు RN 055039068 IN తేదీ 17.08.2024 (తాత్కాలిక చిరునామా). 5. తిరిగి వచ్చిన సెర్వ్‌కాని పోస్టల్‌కవర్ (తాత్కాలిక చిరునామా). 6.ఛార్జ్‌షీట్ యొక్క విషయాలు ప్రచురించబడిన రెండు అడ్రస్‌లు కవరింగ్ అయిన వార్తా పత్రిక వార్తలోని 07.09.2024 తేదీ పత్రికా ప్రచురణ. 7.DE యొక్క శాశ్వత చిరునామాకు జారీ చేయబడిన 12.09.2024 తేదీ ఎంక్వైరీ నోటీస్. 8. పోస్టల్ రసీదు నం.RN151469348 IN. 9. పోస్టల్ ట్రాక్ రిపోర్ట్ తేది: 18.09.2024. 10. తాత్కాలిక చిరునామాకు జారీ అయిన 12.09.2024 తేదీ ఎంక్వైరీ నోటీస్. 11. పోస్టల్ రసీదు నం: RN 151469334 IN తేదీ: 13.09.24. 12. పోస్టల్ రిటర్న్డు కవర్ తేదీ: 20.09.2024. 13. శాశ్వత చిరునామాకు జారీ అయిన 23.09.2024 తేదీ ఎంక్వైరీ నోటీస్. 14. పోస్టల్ రసీదు నం.: RN 151470482 తేది: 24.09.24. 15.పోస్టల్ ట్రాక్ రిపోర్ట్ తేదీ: 10.01.2024. 16. తాత్కాలిక చిరునామాకు జారీ చేయబడిన 23.09.2024 తేదీ ఎంక్వైరీ నోటీస్. 17. పోస్టల్ రసీదు నం: RN 151470258 IN తేది: 24.09.2024. 18. రిటర్న్డు పోస్టల్ కవర్ తేది: 30.09.2024. 19. EO లేఖ తేది: 30.10.2024. 20. పత్రికా ప్రచురణ తేదీ: 05.11.2024. 21. ఎంక్వైరీ ప్రొసీడింగ్స్ తేదీలు : 21.09.2024, 30.09.2024, 09.11.2024. 22. ఎంక్వైరీ రిపోర్ట్ తేది: 30.11.2024. 23.RPADచే సెకండ్ మరియు ఫైనల్ షోకాజ్ నోటీస్ తేది: 25.01.2025. RPADచే ప్రస్తుత మరియు శాశ్వత చిరునామా (RN 151468356 IN మరియు RN 151468342 IN) 27.01.2025న. 24. పై నోటీస్ యొక్క 27.01.2025న వార్త పత్రికా ప్రచురణ.

తదుపరి 1 నుండి 24 వరకు ప్రస్తావించబడిన మరియు ఉదహరించబడిన పత్రాలకు సంబంధించి, 25.01.2025 (క్ర.సం.23 మరియు 24 వద్ద ఉదహరించబడింది) తేదీ ఇచ్చిన తుది షోకాజ్ నోటీసుకు సంబంధించి మీ వివరణ మాకు ఇప్పటివరకు అందలేదు, రికార్డులలో అందుబాటులో ఉన్న మీ శాశ్వత మరియు ప్రస్తుత చిరునామాలకు మరియు 27.01.2025న వార్త పత్రిక ప్రచురణ ద్వారా నోటీసులను పంపినప్పటికి, ఎంక్వైరీ రిపోర్ట్ మరియు ప్రతిపాదిత సర్వీస్ నుండి తొలగింపుపై మీకు ఇవ్వడానికి ఎటువంటి వివరణ ఇవ్వడానికి లేదని యాజమాన్యం భావిస్తోంది. సర్వీస్ నుండి తొలగింపుకు యాజమాన్యం ప్రతిపాదించిన శిక్షతో మీరు నిస్సందేహంగా ఏకీభవిస్తున్నారని భావించబడుతుంది. క్ర.సం.1 వద్ద ఉదహరించబడిన తేది ఛార్జ్ షీట్ ద్వారా, సహజ న్యాయం యొక్క సూత్రాల ప్రకారం మీ కేసును వాదించడానికి మీకు న్యాయమైన మరియు సహేతుకమైన అవకాశాన్ని ఇవ్వడం ద్వారా విచారణ అధికారి మీపై మోపబడిన ఆరోపణలపై విచారణ క్ర.సం.1 వద్ద ఉదహరించబడిన తేదీ ఛార్జిషీట్ ప్రకారం నిర్వహించారు. కానీ విచారణ షెడ్యూల్‌లకు సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లుబాటు అయ్యే సమాచారం అందిన తర్వాత కూడా, మీరు విచారణ ప్రక్రియలకు హాజరుకాకుండా ఉండటం ద్వారా మరియు మీ కేసును వాదించడానికి దూరంగా ఉండాలని ఎంచుకున్నారు.

విచారణ ప్రక్రియలు, రికార్డుల్లోని ఆధారాలు మరియు ఇతర ముఖ్యమైన ఆధారాలను యాజమాన్యం జాగ్రత్తగా పరిశీలించింది మరియు విచారణ అధికారి రిపోర్ట్ విషయాలతో విభేదించడానికి ఎటువంటి కారణం కనబడలేదు మరియు విచారణ అధికారి కనుగొన్న విషయాలతో ఏకీభవించింది.

యాజమాన్యం మీకు అనేక నోటీసులు పంపింది, అందులో మీరు విధులకు హాజరు కావాలని, యాజమాన్యానికి వివరణ ఇవ్వాలని సూచించారు. మీ చిరునామాలకు పంపిన అన్ని నోటీసులు డెలివరీ కాలేదు. యాజమాన్యం మీకు తెలియజేయడానికి తన వంతు ప్రయత్నం చేసింది. మీరు మీ విధులకు హాజరు కాలేదు పైగా మీ తాజా అనధికార గైర్హాజరీ కాలానికి గల కారణాల గురించి యాజమాన్యానికి ఎటువంటి సమాచారం పంపలేదు. గతంలో కూడా మీరు ఇలాంటి మరియు ఇతర దుష్ప్రవర్తనలకు పాల్పడ్డారు మరియు గత సేవా రికార్డుకు సంబంధించిన రికార్డును కూడా విచారణలో దాఖలు చేసి గుర్తించబడింది. విచారణలో దాఖలు చేసిన అన్ని పత్రాలు మీకు అందించబడ్డాయి. రిఫరెన్స్ 1లో ఉదహరించబడిన ఛార్జ్‌షీట్‌లో మీపై మోపబడిన ఆరోపణలను సమర్థించడంతో పాటు, విచారణలో మీ గత సేవా రికార్డు గురించి ఎదుర్కొనేందుకు మరియు సమర్థించుకోవడానికి మీకు అవకాశం ఇవ్వబడింది. అదనంగా, మీరు గతంలో మీ దుష్ప్రవర్తనకు అనేక సందర్భాల్లో క్షమాపణలు చెప్పారు.

మీ ప్రవర్తనని సరిదిద్దుకోవడానికి అనేక అవకాశాలు ఇచ్చినప్పటికీ, మీరు మీ క్రమశిక్షణా రాహిత్య వైఖరిని మార్చుకోవడంలో విఫలమయ్యారు మరియు హెచ్చరికలు మరియు ఇతర చిన్న శిక్షలతో మిమ్మల్ని వదిలేయడం ద్వారా యాజమాన్యం చూపిన మంచి ప్రవర్తనను నిర్లక్ష్యం చేస్తూ లోకువగా ఇలాంటి లేదా ఇతర దుష్ప్రవర్తనలను పునరావృతం చేసి తిరిగి విఫలమయ్యారు. అందువల్ల మీరు ఎప్పటికప్పుడు కుంటి వాగ్దానాలు మరియు సాకులు చెప్పడం ద్వారా ప్రతిపాదిత శిక్ష నుండి తప్పించుకోవడం అలవాటు చేసుకున్నారు. రిఫరెన్స్ నంబర్ 1లో ఉదహరించబడిన ఛార్జ్‌షీట్ ద్వారా మీపై మోపబడిన అభియోగాలు రికార్డులో అందుబాటులో ఉన్న విషయాల ఆధారంగా (మౌఖిక మరియు డాక్యుమెంటరీ ఆధారాలు రెండూ) సహేతుకమైన సందేహానికి మించి నిరూపించబడ్డాయి మరియు విచారణ అధికారి రిఫరెన్స్ నంబర్ 22లో ఉదహరించబడిన తన నివేదిక ద్వారా ఆ ఆరోపణలకు మీరు దోషిగా నిర్ధారించారు.

రిఫరెన్స్ నంబర్: 1లో ఉదహరించబడిన ఛార్జ్‌షీట్ ప్రకారం విచారణ ప్రక్రియలు, రికార్డులో ఉన్న ఆధారాలు (మౌఖిక మరియు డాక్యుమెంటరీ రెండూ), విచారణ అధికారి కనుగొన్న విషయాలు, EO రిపోర్ట్‌పై మీ అభ్యంతరాలపై మరియు ప్రతిపాదిత శిక్షపై మీ వివరణ లేదు, రెండవ మరియు తుది షోకాజ్ నోటీసుకు మీ వివరణ లేదు, మీ గత రికార్డు మరియు రికార్డులో అందుబాటులో ఉన్న ఇతర సంబంధిత సామగ్రి మరియు సర్వీస్ నుండి తొలగింపు ప్రతిపాదిత శిక్ష తప్ప మరే ఇతర శిక్షను విధించడానికి ఎటువంటి మినహాయింపు పరిస్థితులు కనుగొనబడలేదు. 06.03.2022 నుండి 16.08.2024 వరకు 732 రోజుల పాటు సుదీర్ఘమైన మరియు నిరంతర అనధికార గైర్హాజరుకు కారణమైనందుకు, 2012 జనవరి నుండి ఆగస్టు 2024 వరకు 922 రోజుల పాటు తరచుగా అనధికార గైర్హాజరుకు కారణమైనందుకు, మొత్తం 1654 రోజుల పాటు అనధికార గైర్హాజరుకు కారణమైనందుకు మీరు దోషిగా నిర్ధారించబడింది.

అనధికారికంగా గైర్హాజరు కావడం, నిర్లక్ష్యంగా పనిచేయడం, తరచుగా దుష్ప్రవర్తన పునరావృతం కావడం వంటి దుష్ప్రవర్తనలు కంపెనీ సర్టిఫైడ్ స్టాండింగ్ ఆర్డర్‌ల యొక్క క్లాజ్‌లు 25.06, 25.12, 25.59, 25.69, 28.01 కింద సూచించే విధంగా తీవ్రమైన మరియు తీవ్రమైన దుష్ప్రవర్తనలు, ఇవి మీకు వర్తించేవి మరియు కంపెనీ ఉత్పత్తికి మరియు ఉత్పాదకతకు గొప్ప నష్టాన్ని కలిగించాయి, అలాగే సంస్థలో క్రమశిక్షణా రాహిత్యానికి కూడా కారణమయ్యారు.

మీరు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రవర్తనకు పాల్పడినందున, యాజమాన్యం మీపై నమ్మకాన్ని కోల్పోయింది మరియు విశ్వాసం కోల్పోవడం వల్ల మిమ్మల్ని ఇకపై ఉద్యోగంలో ఉంచలేకపోతోంది. ఉత్పాదకత కోల్పోవడం వ్యాపార నష్టానికి దారితీస్తుంది మరియు యాజమాన్యం తన కస్టమర్లకు కట్టుబడిఉన్న డెలివరీ షెడ్యూల్‌లను పాటించడంలో విఫలమవుతుంది.

మీపై సర్వీస్ నుండి తొలగింపుగా విధించబడిన దండన, పరిశ్రమలో క్రమశిక్షణను కాపాడటానికి మరియు నాణ్యత మరియు ఉత్పాదకతను కాపాడటానికి మీపై నిరూపించబడిన దుష్ప్రవర్తనకు నిష్పత్తిలో ఉంటుంది. ఇది లేకుండా పరిశ్రమ యొక్క మనుగడ మరియు మీ తోటి కార్మికులు మరియు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల ఉపాధి కోల్పోయే ప్రమాదంలో పడుతుంది ఎందుకంటే పరిశ్రమ ఉన్నంత కాలమే కార్మికుల ఉద్యోగం ఉంటుంది.

పైన పేర్కొన్న కారణాల వల్ల, కంపెనీ సర్టిఫైడ్ స్టాండింగ్ ఆర్డర్‌ల క్లాజ్ 27.1.6 ప్రకారం, సర్వీస్ నుండి తొలగింపు అనే ప్రతిపాదిత శిక్షను విధించడం వల్ల పరిశ్రమలో క్రమశిక్షణ మరియు సామరస్యాన్ని కాపాడటానికి న్యాయం జరుగుతుందని యాజమాన్యం దృఢంగా అభిప్రాయపడింది.

కాబట్టి, మీరు 31.01.2025 నుండి కంపెనీ సర్వీస్‌ల నుండి తొలగించబడ్డారు.

దీనితో పాటు 28.01.2025 తేదీ నాటి SBI చెక్కు నెం: 372769, ID చట్టంలోని సెక్షన్ 33(2) (b) ఏర్పాటు నిబంధనకు అనుగుణంగా ఒక నెల జీతం SBI నుండి తీసుకున్న రూ.46,511/- (రూపాయలు నలభై ఆరు వేల ఐదు వందల పదకొండు మాత్రమే) మరియు యాజమాన్యం ఈ నిబంధనల మీ పేరిట ఏర్పాట్లు కూడా ప్రకారం ఈరోజు అంటే 31.01.2025న గౌరవనీయ అదనపు పారిశ్రామిక ట్రిబ్యునల్ కమ్ అదనపు కార్మిక కోర్టు ముందు దరఖాస్తును దాఖలు చేసిందని మీకు ఇందుమూలంగా తెలియజేయబడింది. మీ పూర్తి మరియు ఫైనల్ సెటిల్‌మెంట్ యొక్క స్టేట్‌మెంట్ కూడా దీనితో జతచేయబడింది.

MRF లిమిటెడ్ తరపున
శిబు సామ్
జనరల్ మేనేజర్

Encl:- SBI చెక్కు నెం: 372769, రూ.46,511/- కొరకు. తేది: 28.01.2025
ఫైనల్ సెటిల్‌మెంట్ స్టేట్‌మెంట్

*gr